Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 213 | Tuesday : 29.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :213 | మంగళవారం 29 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774




# సృష్టి కథ.. ఇంతింత కాదయా

## సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో బిగ్ ట్విస్ట్

- నగరంలోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను రాత్రికి రాత్రే ఎత్తేసినట్లు తెలుస్తోంది.
- సెంటర్‌కి ఉన్న బోర్డులను తొలగించడంతో పాటు సెల్లార్‌లో ఉన్న రెండు కార్లు మాయం
- విజయవాడ సెంటర్‌కు అనుమతులు లేవని, అక్రమంగా నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యాధికారులు నిన్న ప్రకటించిన సంగతి తెలిసిందే
- ఈ తరుణంలో సోమవారం ఉదయం సెంటర్‌కు ఉన్న బోర్డులు మాయం కావడం గమనార్హం.
- సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో దర్యాప్తు లోతుల్లోకి వెళ్లే కొద్దీ.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే డాక్టర్ అట్లూరి నమ్రతతో సహా 8 మందిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే కేసుల నేపథ్యంలో.. నగరంలోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను రాత్రికి రాత్రే ఎత్తేసినట్లు తెలుస్తోంది. సెంటర్‌కి ఉన్న బోర్డులను తొలగించడంతో పాటు సెల్లార్‌లో ఉన్న రెండు కార్లు మాయం అయ్యాయి. అదే సమయంలో.. విజయవాడ సెంటర్‌కు అనుమతులు లేవని, అక్రమంగా నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యాధికారులు నిన్న ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో సోమవారం ఉదయం సెంటర్‌కు ఉన్న - మిగతా3లో




## భూమ్మీద దేన్నైనా ఫోర్జరీ చేస్తారు కదా?

- ఈసీకి 'సుప్రీం' ప్రశ్న
- ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డు ని చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్ల కింద పరిగణించాల్సిందే
- బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌లో భాగంగా ఆధార్‌ను గుర్తింపుకార్డుగా ఈసీ పరిగణించడం లేదు

# ఏపీ ఫ్రెండ్లీ ప్రభుత్వం.. పెట్టుబడులతో రండి

- సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చంద్రబాబు బృందం భేటీ
- ఏపీలో హౌసింగ్, సబ్ సీ కేబుల్ రంగంలో పని చేసేందుకు సింగపూర్ సిద్ధం
- గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలి
- లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉంది
- ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోంది
- సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం సోమవారం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు - మిగతా3లో






## ఏపీలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 ఎంపీటీసీ 2 జడ్పీటీసీ, 2 సర్పంచ్ స్థానాల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ
- రామకుప్పం, కారంపూడి, విడవలూరు ఎంపీటీసీ ఎన్నికలు..
- ఇక, జూలై 30 నుండి ఆగష్టు 1 వరకూ నామినేషన్ల స్వీకరణ
- ఆగస్టు 12న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

3



## 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం

- భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్' నిదర్శనం
- మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిది
- పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## ఫలించిన ట్రంప్ దౌత్యం

- థాయ్-కంబోడియా తక్షణ కాల్పుల విరమణ
- థాయ్-కంబోడియా తాజా సరిహద్దు ఘర్షణలకు ఎట్టకేలకు ముగింపు
- ఈ ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం దశాబ్దాలుగా కొనసాగుతున్నదే
- అయితే.. ఈ ఏడాది మే చివరి వారంలో కంబోడియన్ సైనికుడి కాల్చివేత ఘటన నుంచి 817



## పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా హతం!

- పరేషన్ మహదేవ్ పేరుతో చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్
- ఆపరేషన్‌లో శ్రీనగర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం
- గత ఏడాది శ్రీనగర్-సోన్‌మార్గ్ హైవేలోని జడ్-మోర్హ్ టన్నెల్ నిర్మాణ పనుల్లో ఉన్న ఏడుగురిని హత్య చేసిన ఘటనలో కూడా సులేమాన్ ప్రమేయం

# ఇది ముమ్మాటీకి ప్రభుత్వ వైఫల్యమే

- నెలరోజులైనా 'సిగాచి' బాధితులకు అందని పరిహారం..
- ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి హరీశ్‌రావు
- 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది
- బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు
- ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు
- ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సంగారెడ్డి**

సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు. - మిగతా3లో




## లోకల్‌బాడీ ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తాం

- బీసీ కమిషన్ తీసుకొచ్చింది మోదీనే
- ' కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.
- ఇక కాంగ్రెస్ కుల గణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.
- తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**
కుప్పం మున్సిపాలిటీ 22వ వార్డు 165 బూత్ లో కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం టీటీడీ బోర్డ్ మెంబర్ వైద్యం శాంతారాం, క్లస్టర్ ఇంచార్జ్ కౌన్సిలర్ సోమ శేఖర్ 22వ వార్డ్ కౌన్సిలర్ సురేష్ ,బూత్ ఇంచార్జ్ కందస్వామి, గిరి, యూనిట్ ఇంచార్జ్ నాగార్జున, గంగమ్మ గుడి డైరెక్టర్ శారదమ్మ, శరవణ, రాధా, తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కడా ఆధ్వర్యంలో అత్యాధునిక
## ఎల్.పి.జి శ్మశానవాటిక నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**
కుప్పం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఎల్.పి.జి శ్మశానవాటిక నిర్మాణానికి సోమవారం రోజు భూమిపూజ కార్యక్రమం నిర్వహించిన కడా పొలిటికల్ చైర్మన్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్, ఐఏఎస్ భూమిపూజ చేశారు.ఈ ఎల్.పి.జి శ్మశానవాటిక ?3 కోట్ల అంచనా వ్యయంతో, డిసెంబర్ 2025 నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంతో నిర్మించబడుతోంది. ప్రణాళిక ప్రకారం, ఇది శుభ్రమైన వాతావరణం, ఆధునిక మౌలిక వసతులతో అవసరమైన అన్ని సౌకర్యాలను కలిగి ఉంటుందిఅని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, రాజకుమార్, కన్నన్, డాక్టర్ సుధీర్, సత్యేంద్ర శేఖర్, గోపీనాథ్, జాకీర్ అహ్మద్,సోము, చెక్కున మణి, ఆర్ముగం, తిరుమగళ్, సుగుణమ్మ, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పీలేరు నియోజకవర్గ కార్యదర్శిగా ం
## టీఎల్ వెంకటేష్ ఏకగ్రీవ ఎన్నిక

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**




అన్నమయ్యజిల్లా పీలేరు భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శిగా టీఎల్ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం పీలేరు సిపిఐ కార్యాలయంలో ప్రతినిధుల సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఐ పీలేరు నియోజకవర్గ నూతన కమిటీని సిపిఐ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. పీలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా టిఎల్ వెంకటేష్‌ను రెండవ సారి ఎన్ను కోవడం జరిగింది. ఆయనతో పాటు సహాయ కార్యదర్శిలుగా నరసింహులు, పివి రమణ కార్యవర్గ సభ్యులుగా 11 మందిని ఎన్నుకో వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టిఎల్ వెంకటేష్ మాట్లా డుతూ పట్టణంలో నూతనబ స్టాండ్ కొరకు,అంతర్గత మురుగునీటి, కాలువ లు,రైల్వే అండర్ బ్రిడ్జి,ఫ్లై ఓవర్ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలని, పీలేరులో ఇండస్ట్రి యల్ పార్కులో నూత నపరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లభూమి కోసంపోరాటం చేస్తానని అన్నారు. అధి కారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని పోరాటం చేస్తామన్నారు.

## ఎంజిఎం క్రీడామైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌లో
## విజయంసాధించిన జట్లకుట్రోఫీల బహూకరణ.




**హిందూపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 28:**
హిందూపురం పట్టణం ఎంజిఎం క్రీడా మైదానంలో ఎం.హెచ్ జబిఉల్లా ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి సోమవారం వరకూ 4 రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో మొత్తము 13 జట్లు పాల్గొన్నాయి. అందులో ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం జట్టు విజయం సాధించినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి. అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ టీమ్ 8 ఓవర్లతో 103/3 పరుగులు, మక్కా హంటర్స్ టీమ్ 57/7 పరుగులు తీసినారు. అందులో ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం టీమ్ విన్నర్‌గా నిలిచారు. గెలిచిన విన్నర్ ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం టీమ్‌కు రూ.20000లు నగదు బహుమతి, రన్నర్‌గా మక్కా హంటర్స్ రహమత్ పురం టీమ్ కు రూ.10000లు నగదు బహుమతి మరియు ట్రోఫీలను అందజేసారు. క్రికెట్ ఆడటంలో గెలుపు ఓటమీలు సాధారణమైన విషయమని, క్రికెట్ గేమ్ క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఇరువురి జట్లను అభినం దించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు డైమండ్ బాబా, ఫాజిల్, జబి, హనీఫ్, సాదిక్, ఆన్సర్, తలహా సమాజ సేవకుడు ఉమర్ ఫరూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన యూత్ వైస్ ప్రెసిడెంట్



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**
అన్నమయ్య జిల్లా వైఎస్‌ఆర్సిపి యూత్ వైస్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సోమవారం ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు వస్తాయని తెలిపారు ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారని మిథున్ రెడ్డి కడిగిన ముత్యముల బయటకు వస్తారని తెలిపారు

# అక్రమ క్వారీ నిర్వహణలో కోట్ల రూపాయల పన్ను ఎగవేత

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 28:**
కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లాలో గత ప్రభుత్వ రాజకీయ ప్రభావం మరియు అవినీతి కారణంగా అక్రమంగా క్వారీ పొందడం, అక్రమ మరియు చట్టవిరుద్ధ నిర్వహణ కార్యకలాపాలు!ప్రాథమిక తనిఖీ నివేదికల ద్వారా 3 కోట్ల పన్నుల ఎగవేత !నిగ్గు తేలని విషయాలు ఎన్నెన్నో ! ప్రశ్నించినా, సహకరించక పోయిన బెదిరింపులు! చిత్తూరు జిల్లాలోని కార్వేటినగరం మండలంలో క్వారీ లీజును అక్రమంగా పొందిన సంఘటన పెద్ద సంచలనంగా మారింది. ప్రకాశం జిల్లా, ఒంగోలు ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి గత ప్రభుత్వ హయాంలో రాజకీయ మరియు వివిధ శాఖల తో గల పరిచయాలు మరియు లోపలి అవినీతి వలన లాభం పొందినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యక్తి చట్ట విరుద్ధంగా క్వారీని సంపాదించి, అనధికారికంగా గ్రానైట్ బ్లాకుల తవ్వకం మరియు రవాణా కార్యకలాపాలలో పాల్గొనడం వలన పర్యావరణ హానికీ, చట్టపరమైన నిబంధనల ఉల్లంఘనకూ కారణమవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై జరిగిన ప్రాథమిక దర్యాప్తులు స్పష్టంగా చూపిస్తున్నాయి ఈ లీజు సరిగ్గా కేటాయించబడలేదు. కేవలం గత ప్రభుత్వ ప్రముఖ రాజకీయ నేతల మరియు ఆ సమయంలో శాఖాధికారులతో ఉన్న సంబంధాల ద్వారా ఈ లీజు పొందినట్లు తెలుస్తోంది. ఈ చర్యలు చట్ట వ్యతిరేకంగా మరియు పర్యవేక్షణ లేకుండా జరిగిన సమయంలో చోటుచేసుకున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో స్థానిక అధికారులచే సర్వే, తనిఖీలు ప్రారంభించినప్పుడు, అధికారులు బెదిరింపులకు గురయ్యారని స్థానికులు అనుకుంటున్నారని సమాచారం. ఇది కాకుండా లీజు దారునికి అనుకులంగా నివేదిక ఇవ్వని అధికారుల మీద కొన్ని తప్పుడు కథనాలు గత ప్రభుత్వం అనుకూల వార్తాపత్రికలో ప్రచురించబడ్డాయని, ఇలా తప్పడు వార్తలు వ్రాయించడంలో స్థానిక అధికారి పాత్ర కీలకంగా ఉన్నట్లు సమాచారం. ఇవి తనిఖీ బృందాల నమ్మకాన్ని తగ్గించే ప్రయత్నంగా రూపొందించబడ్డాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ విధంగా అసత్య ప్రచారాలు అక్రమ కార్యకలాపాలను సమర్థించేందుకు చేయబడ్డాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అలానే, క్వారీ లీజు మంజూరు విషయం లో ఆ సమయంలో ఉన్న శాఖాధికారులపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతములో లీజుదారుని భార్య పేరు మీద ఉన్న క్వారీ లీజులో జరిగిన అవకతవకలను కప్పిపుచ్చడానికి నిబంధనలకు వ్యతిరేకంగా ఈ క్వారీ లీజు మంజూరు చేయించి, జరుగుతున్న అక్రమాలను పట్టించుకోకుండా చేయించారని సమాచారం. ఇది కేవలం చట్టాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, ప్రాంతీయ జీవనోపాధిని మరియు పర్యావరణ సమతుల్యతను కూడా దెబ్బతీసినట్లు నివేదికలు సూచిస్తున్నాయి.లీజుదారుడు ఇప్పటి స్థానిక శాఖాపరమైన అధికారులను, ముఖ్యంగా టెక్నికల్ అసిస్టెంట్ తో సన్నిహితంగా ఉంటూ గత ప్రభుత్వంలో వారితో కలసి పనిచేసిన కొందరు ముఖ్య అధికారులు ద్వారా ప్రభావితం చేసి శాఖాపరమైన సమాచారాన్ని ముందస్తుగా తెలుసుకుంటూ వేరు వేరు విధానాల ద్వార క్వారీ మీద ఎటువంటి చర్యలు తీసుకోకుండా ప్రయత్నిస్తున్నారు అని సమాచారం. ఇంకా తీవ్రతను పెంచుతూ, ప్రాంతీయ ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేసినట్లు చెబుతున్నారు. ఇది ప్రజల దృష్టిని నిజమైన సమస్యల నుండి మళ్లించే రాజకీయ వ్యూహంగా ఉందని విమర్శకులు అంటున్నారు.ఈ నేపథ్యంలో, స్థానిక ప్రజలు మరియు పర్యావరణ సంఘాలు తక్షణ విచారణ జరిపించి క్వారీ నిలుపుదల చేసి తగిన చర్యలు తీసుకోవడానికి డిమాండ్ చేస్తున్నాయి. ఈ సంఘటన కారణంగా ప్రజలు పర్యావరణ పరిరక్షణ మరియు న్యాయబద్ధ వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని కోల్పోతున్నారనే భావన వ్యక్తమవుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశంపై దృఢమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పౌరుల చైతన్యం మరియు అధికారుల నిజాయితీ ద్వారానే న్యాయం నిలవగలదని పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండగలదని స్థానిక ప్రజలు విశ్వసిస్తున్నారు.



## విజయవంతంగా ముగిసిన
## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్ వి ఎల్ వాలీబాల్ క్రికెట్ టోర్నమెంట్







**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**
ముగిసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్‌విఎల్ వాలీ బాల్ క్రికెట్ టోర్నమెంట్ మూడు రోజులుగా జరుగుతున్న ఈ టోనీలో బెంగళూరు జెఆర్సి జట్టు మొదటి బహుమతిని 50001/రూ కొత్తపేట యువ నాయకుడు రాహుల్ కుమార్ అందజేశారు. రెండో బహుమతి 30000/రూ గౌతమ్ చెన్నై జట్టు కు కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అప్పు ముఖేష్ అందజేశారు. మూడోవ బహుమతి 15000/రూ డేంజర్ బాయ్ బిర్రదనపల్లి సర్పంచ్ జె.కె సంతోష్ అందజేశారు. నాలుగో బహుమతి 10000/రూ గెలుపు పొందిన అంబేద్కర్ లెవెల్ కు చంద్ర మెకానిక్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడాకారులను ఉత్తేజపరచడానికి తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎప్పుడు ముందుంటారని మరియు దాదాపు 22 కోట్ల రూపాయలతో బెంగళూరు చిన్న స్వామి స్టేడియం తో ఏం మాత్రం తగ్గకుండా ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం అవుతుందని. ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞత తెలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పి గోపీ నాథ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, మాజీ సర్పంచ్ విజీ ప్రతాప్ మాజీ యువత అధ్యక్షులు చెక్కనతం మణి, జెకె సంతోష్, కొత్తపేట ఇంచార్జ్ అప్పు, ముకేష్, మాజీ ఎంపిటిసిలు వేణుగోపాల్, ఆర్ఆర్ రవి, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మునియప్ప,ఎక్స్ తిరుపతి గంగమ్మ గుడి డైరెక్టర్ మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పూడ్చిపెట్టిన శవాన్ని తీసుకెళ్తామంటూ వచ్చిన కుటుంబీకులు,



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 28:**
పలమనేరు నియోజకవర్గం పలమనేరు హిందూస్మశానవాటికలో ఆసక్తికర ఘటన సోమవారం చోటుచేసుకుంది.గంగవరం మండలంపోలీస్ స్టేషన్ పరిధి పత్తికొండలో గత నాలుగు రోజుల ముందు ఓ వ్యక్తి ఉరివేసుకుని మృతిచెందినసంగతి అందరికీ విధితమే.అతని కోసం బంధువులు ఎవరూ రాకపోవడంతో పోలీసుల ఆదే శాల మేరకు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు హిందూ సంప్రదాయ పద్ధతులతో అంత్య క్రియలు పూర్తి చేశారు.ఈ విషయంసామా జిక మాధ్యమాల్లో వైరల్ కాగా దీనిని గమ నించిన మృతిచెందిన వ్యక్తికుటుంబీకులు కర్ణాటకనుండి అంబులెన్స్ తో సహా పల మనేరుకు వచ్చారు. కోలార్ కు చెందిన బత్తెప్పతమ బంధువు అని అనారోగ్య కారణాలు రీత్య ఉరివేసుకున్నాడని వారు తెలిపారు. పూడ్చిపెట్టిన శవాన్ని తీసుకెళ్లి అక్కడ ఖననం చేసుకుంటామని తెలప డంతో స్థానికులు మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు వారి కుటుంబీకులకు నచ్చజెప్పి హిందూ సంప్రదాయ ప్రకారమే అంత్యక్రియలు నిర్వహించాము శవాన్ని మళ్లీ తీయడం మంచిది కాదని చెప్పడం తో కన్విన్స్ అయివారు చేసిన మంచిపని కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ, తర్వాత జరిగే 11రోజుల కార్యక్రమాలు ఇక్కడే చేసుకుంటామని తెలిపి బయలుదేరి వెళ్లారు.ఈ ఘటనస్థానికంగా ఆసక్తికరం గా మారింది.

## మిథున్ రెడ్డి బెయిల్ కోసం
## 101 టెంకాయల మొక్కుబడి చెల్లింపు

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**



అన్నమయ్యజిల్లా పీలేరు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి బెయిలు మంజూరు అవ్వాలని వైయస్సార్సిపి జిల్లా యువజన కార్యదర్శి సునీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, శివాలయములో శివుడికి 101కొబ్బరి కాయలు కొట్టిప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి విక్టరీ వెంకటరమణారెడ్డి కాలనీచిన్న వెంకటరమణ ఉదయ్ ఆనంద్ పరమేశ తదితరులు పాల్గొన్నారు.

## వెదురుకుప్పం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో
## అడ్మిషన్లు ప్రారంభమైనవి



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**
స్థానిక డా"వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో 2025-2026 విద్యా సంవత్సరా నికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళా శాల ప్రిన్సిపల్ డా. బి.అన్నపూర్ణ శారద ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో డిగ్రీ ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైనది కాబట్టి ఇంటర్మీడియట్ తత్సమాన విద్యార్హత కలిగిన విద్యార్థులు కళాశాలలో చేరేందు కు అందుబాటులో ఉండే వివిధ కోర్సులు, బిఏ హానర్స్ ఎకనామిక్స్,బీకాం కంప్యూ టర్ అప్లికేషన్స్, బీఎస్సీ కెమిస్ట్రీ,బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ గ్రూపులన్నీ అందు బాటులో ఉన్నాయి.చేరదలిచినవారు సంబంధించిన సర్టిఫికెట్లన్నీ ఒరిజినల్ తో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో కళా శాలకు వచ్చి,మంగళవారం 29నుండి అడ్మిషన్ ప్రక్రియ ఆఫ్లైన్,ఆన్లైన్లో కళాశాల లో చేయబడునని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు: డా.భరణి నాథ్ రెడ్డి 9885125771,నరేంద్ర బాబు 7702917803,డా. భీమ మోహన రావు 9704425888

## కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ అధినేత
## డా.ఎం.పవన్ కళ్యాణ్‌కు సేవారత్న అవార్డు

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**



కర్ణాటక రాజ్య డిజిటల్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్ణాటకలోని తుమకూరు సిద్ధగంగా ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆవరణలో జై జవాన్ జై కిసాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సిద్ధగంగా మట్ ఉత్తరధికారి శ్రీ శ్రీ సిద్దేశ్వర స్వామిజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ దేశానికి సైనికులు, రైతులు వెన్నుముక అని అన్నారు. ఈ సందర్భంగా దేశ రక్షణకు సేవ చేస్తున్న సైనికులకు, రైతులకు మరియు సమా జంలో ఉత్తమ సేవలు చేస్తున్న వారికి అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కుప్పంకి చెందిన కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ అధినేత డా.ఎం.పవన్ కళ్యాణ్ కి సేవారత్న అవార్డును స్వామిజీ వారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డా.ఎం.పవన్ కళ్యాణ్ కి వారి స్నేహితులు, శ్రేయోభిలాషులు కృతజ్ఞతలు తెలిపారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే

-మొదటిపేజీ తరువాయి

ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార?ండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటుంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటుంబీకులు అంటున్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇచ్చి, నెలనెలా వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.

'బాధితులకు పరిహారం ఇవ్వాలని సైంటిస్ట్ ఫర్ పీపుల్ స్వచ్ఛంధ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది.

నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలి. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



'మేం అందరం డిమాండ్ చేస్తే తెల్లారి మెల్లగ సీఎం వచ్చి, మీడియా ముందు ఫోజులు కొట్టిండు.

కంపెనీని తిట్టినట్లు బిల్డప్ ఇచ్చి పోయిండు. కోటి ఎవరు ఇస్తారు..? ప్రభుత్వమా, కంపెనీనా..? అని మీడియా అడిగితే ఎవరు ఇస్తే ఏందని ఆ రోజు సీఎం దబాయించిండు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు. అక్కడ మూడు రోజుల్లో ఇస్తే, ఇక్కడ నెల రోజులు గడిచింది. అయినా ఎందుకు ఇవ్వడం లేదు. ఇచ్చిన హామీ మేరకు మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు. తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

అసలు ఎవరు ఇస్తరు, ఎక్కడ ఇస్తరు..? నువ్వు పట్టించుకోవు. కంపెనీ పట్టించుకోదు. కరోనా సమయంలో కేసీఆర్ వలస కార్మికులను పట్టించుకున్నరు. సీఎస్‌కు బాధ్యతలు అప్పగించి కార్మికులను జార?ండ్, యూపీ, బీహార్ లాంటి వారి సొంత రాష్ట్రాలకు రైళ్లలో పంపించారు. వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అని వారికి ఎంతో గౌరవం ఇచ్చాడు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం మృతదేహాలను నూనె డబ్బాల్లో ప్యాక్ చేసి ఇచ్చిండు. ఇది రేవంత్ రెడ్డి, ఈ కాంగ్రెస్ దుర్మార్గ, అమానవీయ చరిత్ర. వలస కార్మికుల డెడ్ బాడీలను అగౌరవపరిచావు. ఇంత దారుణం ఎందుకు రేవంత్ రెడ్డి' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. 'అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదు. నువ్వు వేసిన కమీటి రిపోర్టు యాడ పోయింది..? నెల రోజులు గడస్తున్నా 54 మంది ప్రాణాలు తీసిన కంపెనీపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. మృతుల్లో తెలంగాణకు చెందిన వారు ఇద్దరు, ఏపీకి చెందిన వారు 9 మంది, మరో 43 మంది యూపీ, బీహార్, జార?ండ్ తదితర రాష్ట్రాల వారు ఉన్నారు. ఎవరిదైనా ప్రాణమే. ఎందుకు ఇంత నిర్లక్ష్యం..? చనిపోయిన వారికి కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు వెంటనే అందించాలి. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలి. గతంలో ఇలాంటి ప్రమాదమే సంగారెడ్డిలో జరిగితే వారం రోజుల్లో రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా, సర్టిఫికెట్లు ఇంటికి వెళ్లి ఇచ్చినం. నెల గడుస్తున్నది తప్ప ఎప్పుడైనా ఈ ఘటన మీద సమీక్ష చేసావా..? ఢిల్లీకి వెళ్లడం రావడం తప్ప ఏనాడైనా బాధతో ఒక రివ్యూ అయినా చేసావా..? ఎస్ఎల్బీసీ ఘటన జరిగి 150 రోజులు అయినా శవాలు బయటికి రావడంలేదు. వారు

చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. సిగాచి ఘటనలో 8 మంది శవాలు ఇవ్వలేదు. బొక్కలు ఇవ్వలేదు. బూడిద ఇవ్వలేదు' అని హరీశ్‌రావు విమర్శించారు. 'ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో స్పందించడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. మృతదేహాలు అప్పగించడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. పరిహారం చెల్లించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోర వైఫల్యం. బాధితులను సకాలంలో మంచి ఆసుపత్రులకు చేర్చి ఉంటే ఆరు ప్రాణాలు దక్కేవి. ఆసుపత్రిలో చేరాక సరైన వైద్యం అందక ఆరుగురు చనిపోయారు. ఇప్పటికీ 14 మంది ఆసుపత్రిలో ఉంటే, అందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. వారు చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నరు. వారికైనా మంచి వైద్యం అందించు. నీ కుటుంబసభ్యులు ఆసుపత్రిలో ఉంటే ఇట్లనే చూస్తవా..? కాపాడుకోవా..? ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే హెలికాప్టర్లు వేసుకొని వెళ్లారు తప్ప డెడ్ బాడీలు తేలేదు. చేపలు మంచిగుంటయని ఓ మంత్రి చేపల పులుసు తిన్నడు. పెట్టిన డేట్లు మారాయి తప్ప, డెడ్ బాడీలను బయటికి తేలేదు. ఎస్ఎల్బీసీ, సిగాచి ఘటనల్లో ప్రభుత్వ బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే జైళ్లలో పెడతావు. కేసులు పెడతావు. 54 మంది ప్రాణాలు బలితీసుకున్న కంపెనీపై మాత్రం కేసు పెట్టవు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటికైనా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం' మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు.

# సృష్టి కథ.. ఇంతింత కాదయా

-మొదటిపేజీ తరువాయి

బోర్డులు మాయం కావడం గమనార్హం. ఉదయం 11గం. అయినా సిబ్బంది సెంటర్‌కు రాలేదు. మరోవైపు ల్యాబ్ ఇంఛార్జి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పై వచ్చిన ఆరోపణలపై అధికారులు చర్యలు సిద్ధం అవుతుండగా.. డాక్టర్ కరుణ, డాక్టర్ వైశాలి, మిగతా సిబ్బంది సైతం అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. మరోవైపు.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సెంటర్ వద్దకు చేరుకుని పరిశీలనలు జరుపుతున్నారు.

సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో దర్యాప్తు లోతుల్లోకి వెళ్లే కొద్దీ.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మరొకరి వీర్యకణాలతో సంతానం కలిగించడం లాంటి గలీజు దందా ఓ కేసు ద్వారా బయటపడింది. సికింద్రాబాద్‌లో ఇది చోటు చేసుకోగా.. అటుపై విజయవాడ, విశాఖపట్నంలో సెంటర్‌లలోనూ ఇంతకు మించే వ్యవహారాలు జరిగాయని తేలింది. వేరే మహిళకు పుట్టిన బిడ్డను తీసుకొచ్చి.. సరోగసి ద్వారా పుట్టిందని నమ్మించే ప్రయత్నాలు జరిగాయని వెల్లడైంది. గతంలోనూ ఈ సెంటర్లపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. పేద మహిళలకు డబ్బు ఆశ చూపి సరోగసికి ఒప్పించి పిల్లలు లేని వారి నుంచి లక్షలు రూపాయలు వసూలు చేసింది డాక్టర్ నమ్రత. ఢిల్లీకి చెందిన గర్భిణిని ఫ్లైట్‌లో విశాఖకు తీసుకొచ్చి .. కోల్‌కతాలోని ఓ దంపతులకు సరోగసి బిడ్డగా అప్పగించింది. ఇందుకుగానూ రూ.30 లక్షలు వసూలు చేసి.. ఇదే విధంగా కోట్ల రూపాయల దందా చేసినట్లు తేలింది. దీంతో ఆమెపై కేసు నమోదు కావడంతో పాటు సెంటర్‌లకు సీజ్ పడడం, ఆమె లైసెన్స్‌లు రద్దు కావడం జరిగిది. అయితే..

**తీగలాగితే..**

సికింద్రాబాద్ యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ కేంద్రం ఘటనతో.. శనివారం ఉత్తర మండలం డీసీపీ సాధనరష్మి పెరుమాళ్, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి, రెవెన్యూ అధికారులు తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా వీర్య సేకరణ, ఐవీఎఫ్, సరోగసీ విధానం తదితర అంశాలను అధికారులు గుర్తించారు. ఇదే సమయంలో విశాఖపట్నం, విజయవాడల్లోనూ సోదాలు చేపట్టారు. ఏపీ, తెలంగాణ, ఒడిశా, కోల్‌కతాలలో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీవారు బ్రాంచీలు నిర్వహిస్తున్నట్టు నిర్ధారణకు వచ్చారు. ఆసుపత్రి నిర్వాహకులపై గతంలో హైదరాబాద్ కేపీహెచ్‌బీ, గోపాలపురం పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నమ్రత వైద్యురాలి లైసెన్స్ రద్దు చేసినా(గతంలో) మరొక వైద్యురాలి పేరుతో అక్రమ సరోగసీ దందా కొనసాగిస్తున్నట్టు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ తరుణంలో.. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఆగడాలపై పోలీసుల ఆరాలు తీయగా షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. వ్యాపార అభివృద్ధి కోసం బీహార్ నుంచి పూజారులను రప్పించి మరీ 9 రోజులపాటు నమ్రత హెూమాలు చేయించింది. బెజవాడ సృష్టిలో.. డాక్టర్ కరుణ, డాక్టర్ సోనాలి, డాక్టర్ వైశాలి ఆధ్వర్యంలో సెంటర్‌ను నమ్రత నడిపిస్తోంది. ఇటు విశాఖలోనూ మహారాణిపేట పీఎస్ పరిధిలోని సెంటర్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. 2023లోనే వీటి లైసెన్లు ముగిశాయి. అయినా కూడా రెండు ఫ్లోర్‌లలో అనధికార సెంటర్లు నడుపుతున్నట్లు గుర్తించారు. అక్కడి మేనేజర్ కళ్యాణిని అదుపులోకి తీసుకుని.. కీలక రికార్డులు స్వాధీనపర్చుకున్నారు. ఇక్కడా ఇతర డాక్టర్ల లైసెన్స్‌ల మీద నమ్రత నడిపిస్తున్న దందా బయటపడింది.




**నమ్రతకు నమ్మిన బంటుగా కల్యాణి..**

విశాఖ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో మేనేజర్‌గా పని చేసిన కల్యాణి అరాచకాలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. పేద మహిళలకు డబ్బు ఆశ చూపడంలో కల్యాణి నెట్ వర్క్ కీలకమని, వాళ్లకు బ్రెయిన్‌వాష్ చేయడంలో కల్యాణి సిద్ధహస్తురాలిగా మారిందని పోలీసులు గుర్తించారు. 2020 నుంచి నమ్రతతో కలిసి పని చేస్తున్న కల్యాణి.. గతంలో ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేసింది. అయితే ఈ ఐదేళ్లలో నర్సు నుంచి ఏకంగా ఓ యూనిట్ మేనేజర్‌గా ఆమె ఎదిగడం కొసమెరుపు.

## ఏపీ ఫ్రెండ్లీ ప్రభుత్వం.. పెట్టుబడులతో రండి

-మొదటిపేజీ తరువాయి



భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్ లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్- ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.


## ఏపీలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 ఎంపీటీసీ 2 జడ్పీటీసీ, 2 సర్పంచ్ స్థానాల ఎన్నికలకు ఇవాళ (జులై 28)నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో రామకుప్పం, కారంపూడి, విడవలూరు ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇక, ఇదే క్రమంలో కొండపూడి, కడియపులంక గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు కూడా జరుగుతాయి. ఇక, జూలై 30 నుండి ఆగస్టు 1 వరకూ నామినేషన్ల స్వీకరణకు అనుమతిస్తారు. ఆగస్టు 12న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగనుండగా, ఆగస్టు 14న ఏపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వస్తాయి. ఆగస్టు 10న సర్పంచ్ ఎన్నికలు .. ఉండగా, అదే రోజున ఫలితాలు విడుదల చేస్తారు.

### యువాంటార్ బి.టెక్. ఐఐటి తిరుపతి వద్ద

## 2025 ఓరియంటేషన్ కార్యక్రమం

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**







శ్రీకాళహస్తి ఐఐటి తిరుపతిజిల్లా తన రాబోయే బి.టెక్. 2025 బ్యాచ్ కోసం యువంతర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కొత్త విద్యార్థులను సంస్థ సంస్కృతి, సౌకర్యాలతో పరిచయంచేయడం లక్ష్యం. ఈ సంవత్సరం మొత్తం 254మంది బి.టెక్ విద్యార్థులు ప్రవేశంపొందారు.ఈ సంద ర్భంగా ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కే.ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ సంస్థ విజయాల అవలోకనాన్ని, దాని బలాలను నొక్కి చెప్పడం చేశారు. విద్యా నియమాలు, విద్యా చక్రం, నిబంధనలు విద్యా వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ రామ కృష్ణ గోర్తివిద్యా శాసనాలు, నిబంధనలను వివరించారు. విద్యార్థులు అంచనాలు, అవసరాలను అర్థం చేసుకునేలా చూసుకున్నారు. కళాశాలజీవితం, విద్యార్థి సౌకర్యాలు విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎన్.ఎన్ మూర్తి కళాశాల జీవితం, విద్యా ర్థులసౌకర్యాలు, ఐఐటి తిరుపతిలో అందుబాటులో ఉన్నపాఠ్యేతర అవకాశాలపై అంతర్దృష్టులను పంచుకున్నారు. ప్రశ్నలు, ఆందోళనలను పరిష్కరించారు. యువంతర్ ఓరియంటేషన్ కార్యక్రమం ఐఐటి తిరుపతిలో కొత్త విద్యార్థులకు ఉత్తేజకరమైన విద్యాప్రయాణానికి నాంది పలికింది. ఈ కార్యక్రమంలో ఇంటరాక్షన్ సెషన్ డైరెక్టర్,డీన్‌లు తల్లిదండ్రులు, విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పునః ప్రారంభం

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**



శ్రీకాళహస్తి స్థానికప్రజల విద్యాభివృద్ధి లక్ష్యంతో శ్రీకాళహస్తి కళాశాల పునః ప్రారంభం పొందే దిశగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టబడ్డాయి. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఎన్నికల హామీని నెరవేర్చుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో స్కిట్ కళాశాల మళ్ళీ పునః ప్రారంభించ బడింది. ఫలితంగా, జేఎన్టీయూ అనంతపురలో శ్రీకాళహస్తి విలీనం కోసం అధికారిక ఉత్తర్వులు వెలుపడ్డాయి. రెండవ విడత ఎంసెట్ కౌన్సిలింగ్‌లో స్కిట్ కళాశాలలిస్ట్ అయింది. శ్రీకాళహస్తి 1997లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానసపుత్రికగా స్థాపించబడింది. అది పేద విద్యార్థులకు ఇంజ నీరింగ్ విద్యనుఅందించడంలో కీలకపాత్ర వహించింది. అయితే, 2020-21 విద్యా సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నూతనప్రవేశాలు నిలిపివేయబడ్డాయి. నేడు కూటమిప్రభుత్వ సహకారం, మంత్రి నారా లోకేష్ నిబద్ధత, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పట్టుదలతో తిరిగి ప్రారంభించేందుకు అనుకున్న ప్రకారం సివిల్సి, ఈసీఈ, ఈఈఈ, సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్, జూనియర్ ఇంజనీరింగ్ కోర్సులు ఈ సంవత్సరం ప్రారంభించ బడనున్నాయి తెలియజేశారు.

# బిజినెస్

## సెక్యూరిటీ గార్డులను తొలగించవద్దు
## దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు
## అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 27:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న వారిలో 50 ఏళ్లు పైగా ఉన్న వారిని సుమారు 30 మందినితొలగిస్తూదేవస్థానం అధికారులు తీసుకున్న నిర్ణయంసరికాదని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. సెక్యూరిటీ గార్డులను నియమకం చేసే సమయంలోనే 50ఏళ్లుపై పడితే ఉద్యోగంలో ఉండరు అని చెప్పాల్సి ఉండాల్సిందని, అలా కాకుండా ఇప్పుడు అర్థాంతరంగా వారిని ఉద్యోగాల్లో నుంచి తీసేస్తే వారు ఎలా బతకాలి అని ప్రశ్నించారు. మరోచోట పని దొరకదు కాబట్టి వారిని కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మానవతా దృక్పథంతో వ్యవహరించి సెక్యూరిటీ గార్డులను కొనసాగించి టెంపుల్ లోవివిధ ప్రాంతాల్లో వినియో గించుకోవాలని సూచించారు. అలాగే హెూంగార్డులను ట్రాఫిక్ విధులు కాకుండా కంచు కడప వద్ద విధుల్లో వినియోగిస్తే భద్రత పటిష్టంగా ఉంటుందని అలాంటివి సరి చేయాలని కోరారు.అదే విధంగా హెూంగార్డులను ఆలయలోపల నాలుగు మాడ వీధులలో విధులను ఏర్పాటు చేస్తే ఎటువంటి తొక్కిసులాట కానీ విపత్కర పరిస్థితిని గాని ఎదుర్కొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది,కనుక హెూంగార్డులను బయటప్రాంతంలో కాకుండా ఆలయ లోపల విధులు ఏర్పాటు చేస్తే బావుంటుందని అంజూరు తారక శ్రీనివాసులు తెలియజేశారు.

## బోయకొండ గంగమ్మకు
## హుండీ ఆదాయం రూ 77.83 లక్షలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**
శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయానికి హుండీ లెక్కింపు ద్వారా రూ 77, 83,633 ఆదాయంగా సమకూరినట్లు ఈవో ఉపకమిషనర్ ఏకాంబరం తెలిపారు. ఆలయంలో 35రోజులు గాను నిర్వహించిన, హుండీ లెక్కింపులో నగదుతో పాటు 21 గ్రాముల బంగారం 394 గ్రాములవెండిని భక్తులుఅమ్మవారికి కానుకలుగా సమర్పించారన్నారు. అదేవిధంగాహుండీ ద్వారా రూ 57,057లు ఆదాయం వచ్చిందన్నారు వీటన్నింటితో పాటు పలురకాలకు చెందిన విదేశీ కరెన్సీని అమ్మవారికి సమర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ ఆలయ అధికార అర్చక సిబ్బంది, సేవకులు పోలీసులు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# భారత్ నుంచి పెట్రోల్ కొని
# చాలా తక్కువ ధరకే అమ్మేస్తున్నారు?



భారతదేశంలో పెట్రోల్ సగటు ధర లీటరుకు రూ.101 ఉండగా, భూటాన్‌లో అదే పెట్రోల్ లీటరుకు రూ.58.8 గా ఉంది. భూటాన్ మన దేశం నుండి ఎక్కువ పెట్రోల్‌ను కొనుగోలు చేస్తుంది. కానీ అక్కడ తక్కువ రేట్లు ఉండడం గమనార్హం. మన దేశంలో పెట్రోల్ రేట్లు ఎప్పుడూ చర్చనీయాంశమే. అంతర్జాతీయంగా ధరలు తగ్గినా మన దగ్గర మాత్రం తగ్గవు. దీనికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు. మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పెట్రోల్ రేట్లు లీటరుకు రూ.94.72 నుండి రూ.107.50 వరకు ఉంటుంది. ఇదే సమయంలో పొరుగు దేశమైన భూటాన్‌లో పెట్రోల్ లీటరుకు రూ.58 నుండి రూ.67 రూపాయలకే లభిస్తుంది. పైగా మన దేశం నుంచి భూటాన్ పెట్రోల్ కొనుగోలు చేస్తుంది. మన దగ్గరి నుండి పెట్రోల్ కొనుగోలు చేసే దేశం ఇంత చౌకగా ఎలా అమ్ముతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. దేశంలో పెట్రోల్ ధర అంతగా పెరిగడానికి పన్నులే కారణం. ఒక వ్యక్తి లీటర్ పెట్రోల్ కొట్టిస్తే.. దానిలో ఎక్కువ భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాలకే వెళ్తాయి. కేంద్ర ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర వ్యాట్, డీలర్ కమిషన్ వంటివి ఉంటాయి. అందుకే మనదేశంలో పెట్రోల్ రేట్లు ఎక్కువగా ఉంటాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర తగ్గినప్పటికీ, దేశ ప్రజలకు దాని ప్రత్యక్ష ప్రయోజనం లభించకపోవడానికి ఇదే కారణం. ప్రభుత్వ పన్ను విధానం చాలా భారీగా ఉండటం వల్ల పెట్రోల్ ధర దాని మూల ధర కంటే చాలా రెట్లు పెరుగుతుంది. భూటాన్ ప్రభుత్వం భారతదేశం నుండి పెట్రోల్‌ను కొనుగోలు చేస్తుంది. కానీ తక్కువ పన్ను లేదా సబ్సిడీ ద్వారా పౌరులకు చౌక ధరకు అందుబాటులో ఉంచుతుంది. అంటే అక్కడి ప్రభుత్వం పౌరులపై పన్ను భారాన్ని మోపదు. అందుకే భూటాన్‌లో అదే పెట్రోల్‌ను లీటరుకు రూ.58 నుండి రూ.67 వరకు విక్రయిస్తున్నారు. భూటాన్ మొత్తం 8 లక్షల జనాభా కలిగిన చిన్న దేశం మరియు అక్కడ పెట్రోల్ వినియోగం చాలా పరిమితం. అటువంటి పరిస్థితిలో, పంపిణీ ఖర్చు కూడా తక్కువగా ఉంటుంది. సబ్సిడీని నిర్వహించడం సులభం. దీనితో పాటు, భూటాన్ పెట్రోల్‌పై ఎటువంటి భారీ ఎక్సైజ్ సుంకాన్ని విధించదు. మన దేశంలో సగటు పెట్రోల్ ధర లీటరుకు రూ.101 నుంచి 107 మధ్యలో ఉంది. చైనా, అమెరికా, ఇరాన్, లిబియా వంటి దేశాల్లో మన దేశం కంటే చాలా తక్కువ ధర ఉంది. అమెరికా వంటి దేశాలు తమ ముడి చమురు అవసరాలలో 60% కంటే ఎక్కువ ఉత్పత్తి చేసుకుంటుండగా, భారతదేశం తన ముడి చమురు అవసరాలలో 90% దిగుమతి చేసుకుంటుంది. భారతదేశంలో డైనమిక్ ఇంధన ధరల వ్యవస్థ అమలులో ఉంది. అంటే పెట్రోల్ ధరలు ప్రతిరోజూ మారుతూ ఉంటాయి.

# రూ.2వేలకుపైగా యూపీఐ పేమెంట్లపై జీఎస్టీ?

యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా డైలీ కోట్లాది రూపాయల లావాదేవిలు జరుగుతున్నాయి.. ప్రపంచంలోనే అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేసే దేశంగా భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.. అయితే.. ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌కు ఆర్బీఐ ఎటువంటి ఛార్జీలు విధించడం లేదు. గతంలో యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు వేస్తారని ప్రచారం జరిగినా.. అటువంటిది ఏమి లేదని కేంద్రప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా డైలీ కోట్లాది రూపాయల లావాదేవిలు జరుగుతున్నాయి.. ప్రపంచంలోనే అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేసే దేశంగా భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.. అయితే.. ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌కు ఆర్బీఐ ఎటువంటి ఛార్జీలు విధించడం లేదు. గతంలో యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు వేస్తారని ప్రచారం జరిగినా.. అటువంటిది ఏమి లేదని కేంద్రప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.. ఈ తరుణంలోనే.. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా యూపీఐ పేమెంట్స్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీఐ ద్వారా పూర్తిగా ఉచిత డిజిటల్ లావాదేవీల శకం శాశ్వతంగా




ఉండకపోవచ్చంటూ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపాయాలను కొనసాగించాలంటే ఎవరోఒకరు ఖర్చును భరించాల్సి ఉంటుందని.. దీంతో ఉచిత యూపీఐ లావాదేవీలు శాశ్వతంగా ఉండవని ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యానించారు. ఇటీవల, =దీ× గవర్నర్ సంజయ్ మల్హోత్రా లావాదేవీలపై ఛార్జీలు విధించడం గురించి మాట్లాడంతో.. రాబోయే కాలంలో, ప్రభుత్వం అలాంటి లావాదేవీలపై ఛార్జీలు విధించవచ్చని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సోషల్ మీడియాతోపాటు.. కొన్ని మీడియా నివేదికలు కూడా ప్రభుత్వం రూ.2000 కంటే ఎక్కువ ఖూ× లావాదేవీలపై +ూ విధించాలని యోచిస్తోందని ప్రసారం చేశాయి. దీనిపై కేంద్రం స్పందించి క్లారిటీ ఇచ్చింది.. దీంతోపాటు.. ఇటీవల, కేంద్ర ప్రభుత్వం రూ.2000 కంటే ఎక్కువ లావాదేవీలపై +ూ విధించాలని యోచిస్తోందా..? అని రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు. రూ. 2000 కంటే ఎక్కువ ఖూ× లావాదేవీలపై జీఎస్టీ విధించాలని జీఎస్టీ కౌన్సిల్ ఎటువంటి సిఫార్సు చేయలేదని పంకజ్ చౌదరి అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ సిఫార్సు ఆధారంగా జీఎస్టీ రేట్లు, మినహాయింపులు నిర్ణయించబడతాయని కూడా ఆయన అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ ఒక రాజ్యాంగ సంస్థ.. ఇందులో కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యూటీలు) సభ్యులు ఉంటారు.

# ఇద్దరు టీమిండియా కోచ్‌లపై వేటు!.. అతడు మాత్రం..

గత కొన్నాళ్లుగా టీమిండియా టెస్టుల్లో నిరాశపరుస్తోంది. ముఖ్యంగా గౌతం గంభీర్ హెడ్‌కోచ్‌గా వచ్చిన తర్వాత స్థాయికి తగ్గట్లు రాణించలేక చతికిలపడుతోంది. స్వదేశంలో రోహిత్ శర్మ కెప్టెన్సీలో కనీవినీ ఎరుగని రీతిలో న్యూజిలాండ్ చేతిలో 3-0తో వైట్‌వాష్‌కు గురైన భారత జట్టు.. ఆస్ట్రేలియా పర్యటనలోనూ చేదు అనుభవం చవిచూసింది. కంగారూ జట్టు చేతిలో 3-1తో ఓడి దాదాపు పదేళ్ల తర్వాత బోర్డర్-గావస్కర్ ట్రోఫీని చేజార్చుకుంది. ఈ క్రమంలో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్-2025 ఫైనల్ చేరే అవకాశాన్ని కూడా టీమిండియా కోల్పోయింది. డబ్ల్యూటీసీ మొదలుపెట్టిన తర్వాత వరుసగా రెండుసార్లు టైటిల్ పోరుకు అర్హత సాధించిన భారత్.. ఈసారి మాత్రం ఇలా డీలాపడింది. అయితే, గత వైఫల్యాలు మరిచి డబ్ల్యూటీసీ 2025-27 సీజన్‌ను ఆరంభించిన టీమిండియా.. ఇంగ్లండ్ పర్యటనలోనూ నిరాశపరుస్తోంది. కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్ నేతృత్వంలో... టెండుల్కర్- ఆండర్సన్ ట్రోఫీలో భాగంగా లీడ్స్‌లో ఓడిపోయిన టీమిండియా.. ఎడ్జ్‌బాస్టన్‌లో మాత్రం తొలిసారి గెలుపు జెండా ఎగురవేసింది. అనంతరం లార్డ్స్‌లో ఓడిపోయిన గిల్ సేన... తాజాగా మాంచెస్టర్‌లో ముగిసిన నాలుగో టెస్టులో 'డ్రా' తో గట్టెక్కింది. ఇక ఓవల్ మైదానంలో.. ఆఖరిదైన ఐదో టెస్టులో గెలిస్తేనే టీమిండియా సిరీస్‌ను 2-2తో సమం చేయగలుగుతుంది. లేదంటే.. విదేశీ గడ్డపై వరుసగా రెండోసారి భంగపాటు తప్పదు. నిజానికి లీడ్స్, లార్డ్స్‌లో వ్యూహాత్మ?క తప్పిదాల వల్లే గెలవాల్సిన మ్యాచ్‌లలో టీమిండియా ఓడిపోయింది. ముఖ్యంగా చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సేవలు వాడుకోకపోవడం.. కరుణ్ నాయర్ విఫలమవుతున్నా వరుస అవకాశాలు ఇవ్వడం తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఈ క్రమంలో హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌పై వేటు వేయాలనే డిమాండ్లు వస్తున్నాయి. అయితే,




గంభీర్‌పై నమ్మకం ఉంచిన యాజమాన్యం బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్, అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డష్కాటేలపై మాత్రం వేటు వేయనున్నట్లు సమాచారం. 'ది టెలిగ్రాఫ్' కథనం ప్రకారం.. ఆసియా కప్-2025 ముగిసిన తర్వాత వీళ్లిద్దరికి ఉద్వాసన పలికేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి రంగం సిద్ధం చేసింది. వెస్టిండీస్‌తో అక్టోబరులో జరిగే సిరీస్‌కు ముందే వీరిపై వేటు వేయనుంది. మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా వచ్చిన తర్వాత టీమిండియా బౌలింగ్ విభాగంలో పెద్దగా మార్పులేమీ రాలేదని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మరోవైపు.. అసిస్టెంట్ కోచ్‌గా డష్కాటే సేవలు కూడా అంత గొప్పగా లేవనే భావనలో ఉంది. ఈ నేపథ్యంలోనే మోర్కెల్, డష్కాటేలను సాగనంపేందుకు బోర్డు సిద్ధమైంది. కాగా గంభీర్ కోరిక మేరకే మోర్నీ మోర్కెల్, డష్కాటేలతో పాటు అభిషేక్ నాయర్‌ను మేనేజ్‌మెంట్ అతడి సహాయక సిబ్బందిలో చేర్చింది. అయితే, ఆస్ట్రేలియా పర్యటన తర్వాత అభిషేక్ నాయర్‌పై వేటు వేసిన బీసీసీఐ... తాజాగా మోర్నీ, డష్కాటేల భవితవ్యంపై కూడా త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

## హెడ్‌కోచ్‌గా శ్రీలంక మాజీ ఓపెనర్.. హాంకాంగ్ అదరగొట్టేనా..?






ఈ ఏడాది ఆసియా కప్ టోర్నీకి తొలిసారి అర్హత సాధించిన హాంకాంగ్ కీలక నిర్ణయం తీసుకుంది. మెగా టోర్నీలో పెద్ద జట్లకు షాకివ్వాలనుకున్న ఆ జట్టు ఉపఖండానికి చెందిన మాజీ క్రికెటర్‌ను హెడ్‌కోచ్‌ను నియమించుకుంది. శ్రీలంక మాజీ ఓపెనర్ కౌశల్ సిల్వాను ప్రధాన కోచ్‌గా ఆ దేశ బోర్డు ఎంపిక చేసింది. పెద్ద ఈవెంట్‌తోనే సిల్వా కోచింగ్ జర్నీ మొదలుకానుంది. 'భవిష్యత్తులో హాంకాంగ్ క్రికెట్ పురోగతికి అంకింతభావం, ప్రతిభావంతులను రాటుదేల్చే నైపుణ్యం కలిగిన సిల్వా ఎంతో ఉపయోగపడతాడు. అతడి మార్గనిర్దేశనంలో మా జట్టు గొప్పగా ఆడుతుందన్న నమ్మకం మాకుంది. అంతేకాదు మా దేశంలో క్రికెట్ వ్యాప్తి కూడా జరుగుతుందని అనుకుంటున్నాం' అని సోమవారం హాకాంగ్ క్రికెట్ చైర్‌పర్సన్ బుర్జి ష్రాఫ్ ఒక ప్రకటనలో తెలిపాడు. కోచింగ్ బాధ్యతలపై సిల్వా స్పందిస్తూ.. క్రమశిక్షణతో పాటు గెలవాలనే కసిని హాంకాంగ్ క్రికెటర్లకు అలవర్చడమే తన లక్ష్యమని చెప్పాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ఆరంభం కానుండగా.. అదే రోజు అఫ్గనిస్తాన్‌తో హాంకాంగ్ తలపడనుంది. టెస్టు ఓపెనర్‌గా శ్రీలంకకు శుభారంభాలు ఇచ్చిన కౌశల్ సిల్వా కుడి చేతివాటం బ్యాటర్. వికెట్ కీపర్ కూడా అయిన అతడు 2011 నుంచి 2018 మధ్య లంకకు ప్రాతినిధ్యం వహించాడు. తన కెరీర్లో కేవలం 39 టెస్టులు ఆడాడంతే. అనంతరం కోచ్‌గా అవతారమెత్తిన సిల్వా.. లకంతో పాటు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లకు మెలకువలు నేర్పించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఘనమైన రికార్డు కలిగిన సిల్వా.. 41 శతకాలతో 13,932 రన్స్ సాధించాడు.

## ప్రజాసమస్యలకు సత్వరపరిష్కారం అవసరం
## గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం అవసరమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్థానిక పరిపాలన భవనంలోని ఎంపీడీవో తహసిల్దార్ ఆఫీసులను సందర్శించి ఆయా అధికారులతో ప్రజా సమస్యలపై చర్చించారు. మండలంలో జరుగుతున్న పలుఅభివృద్ధి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. రెవెన్యూ ఎన్ఆర్ఈజీఎస్ పక్కాగృహాలు వంటి వాటిపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతమ్మ ఎంపీడీవో లీలా మాధవి తెలుగు దేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి సుధాకర్ రెడ్డి, బోయకొండ సుబ్బు, హమీద్ ఖాన్, సుబ్రహ్మణ్యం, రమణ,నాగరాజు రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, చిన్న రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదాహార్తిని తీర్చిన టిడిపి నాయకులు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 28:** మండలంలోని బిల్లేరు క్రాస్ వద్ద ప్రజలకు ప్రయాణికులకు దాహార్తిని తీర్చడానికి మండల టిడిపి అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి సహకారంతో త్రాగునీటి కుళాయిలను ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ప్రయాణికులకు త్రాగునీటి సౌకర్యం కల్పించలేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానిక నాయకులు త్రాగునీటి ట్యాంకు కొళాయిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ మరమ్మతులు చేసి సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మని రాజు, సింగిల్ విండో సభ్యులు సుబ్బరాజు, కొండయ్యగారిపల్లి పార్టీ అధ్యక్షులు ఖాదర్ భాష, చింతమాకు లపల్లి పార్టీ అధ్యక్షులు ఎస్ షావలి, షాజహాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143